1st Happy Work Anniversary. Year

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 5 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

### ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు.. తెలంగాణ ప్రభుత్వానికి, ఈసీకి..

# సుప్రీం నోటీసులు

**ఫిరాయింపుల అంశంపై మార్చి 22 లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని సుప్రీం ఆదేశం**
**తదుపరి విచారణను మార్చి 25 కి వాయిదా**




**ఢిల్లీ:**
నేడు సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ జరిగింది. బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణలో భాగంగా బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘం, ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపుల అంశంపై మార్చి 22 లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని సుప్రీం ఆదేశించింది. తదుపరి విచారణను మార్చి 25 కి వాయిదా వేసింది. మంగళవారం మధ్యాహ్నం జరిగిన - మిగతా3లో



### విశ్వసనీయ భాగస్వామిగా భారత్

- ‘మన దేశానికి ఈ పని చేయగల సత్తా ఉంది
- మీ అందరూ (పరిశ్రమ) సత్తా ఉన్నవారు, ఇది మనకు మహత్తర అవకాశం
- ప్రపంచం అంచనాలను కేవలం ఒక వీక్షకునిగా మన పరిశ్రమ చూడరాదని కోరుకుంటున్నా
- ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలుగా పరిశ్రమతో కలసి పని చేస్తున్నది
- ప్రధాని నరేంద్ర మోడీ

### రాష్ట్ర ప్రయోజనాలను

# కాపాడాలి

- తెలంగాణ రేషన్ కోటా పెంచండి:
- కేంద్రానికి సీఎం విజ్ఞప్తి
- 2014-15కి గాను సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లు విడుదల చేయాలి
- ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యం బకాయిలు రూ.343.27 కోట్లు విడుదల చేయండి
- సిఎంఆర్ డెలివరీ గడువును పొడిగించాలి
- కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీని కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ/ హైదరాబాద్**
ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం, మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. 2014-15 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ. 1,468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343.27 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి గడువును - మిగతా3లో



### ట్రంప్ ప్రతీకార సుంకాల ప్రకంపనలు

- ట్రంప్ సుంకాల దెబ్బకు కుదేలయిన అమెరికా మార్కెట్లు
- ఇప్పటికే చైనా ఉత్పత్తులపై 10 శాతం ప్రతీకార సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా 20 శాతానికి పెంచడం తెలిసిందే.
- ఫెంటనిల్ డ్రగ్స్ అక్రమ రవానాను అడ్డుకోవడంలో బీజింగ్ విఫలమవడం వల్లే ఈ నిర్ణయం

# ప్రక్షాళన మొదలు

- ఆ నేతలకు మీనాక్షి నటరాజన్ వార్నింగ్
- నేటి నుంచి రాష్ట్రంలో పార్టీ పనితీరుపై పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష
- పార్టీ కోసం పనిచేసిన వారి వివరాలు తానే స్వయంగా తెప్పించుకుంటున్నానని చెప్పిన మీనాక్షి..
- ఇంఛార్జ్ వల్లే సమస్యలు వస్తే.. పదవి నుంచి తొలగిస్తామంటూ ఆమె ఖరాఖండిగా చెప్పేశారు.



**హైదరాబాద్**
సోషల్ మీడియా వేదికగా సొంత పార్టీ నేతలు విమర్శించుకోవద్దని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. ఆమె నేటి నుంచి రాష్ట్రంలో పార్టీ పనితీరుపై పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా చేపట్టారు. గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన మెదక్ లోక్‌సభ నియోజకవర్గ సమీక్ష నిర్వహించారు. పార్టీ అంతర్గత విషయాలు బయటకు మాట్లాడితే వేటు తప్పదంటూ మీనాక్షి నటరాజన్ హెచ్చరించారు. పార్టీ కోసం పనిచేసిన వారి వివరాలు తానే స్వయంగా తెప్పించుకుంటున్నానని చెప్పిన మీనాక్షి.. నియోజకవర్గ ఇంఛార్జ్‌లు బాధ్యతతో పనిచేయాలన్నారు. ఇంఛార్జ్ వల్లే సమస్యలు వస్తే.. పదవి నుంచి తొలగిస్తామంటూ ఆమె ఖరాఖండిగా చెప్పేశారు. పటాన్ చెరువులో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తమను ఇబ్బంది పెడుతున్నారన్న కాట శ్రీనివాస్ గౌడ్.. సమస్య పరిష్కారం కోసం కమిటీ వేసినా.. ఇప్పటి వరకు రిపోర్ట్ ఇవ్వలేదంటూ ఫిర్యాదు చేశారు. వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించాలంటూ ఇంఛార్జ్‌ని - మిగతా3లో



### ఎకో టూరిజం పెద్ద ఎత్తున

# అభివృద్ధి చేయాలి

- సమ్మక్క, సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాలు
- ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి
- శాశ్వత ప్రాతిపదికన పనులు మొదలు పెట్టండి
- టైగర్ రిజర్వ్ ప్రాంతాలకు దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించాలి
- పురాతన దేవాలయాలు పునరుద్ధరించాలి
- గిరిజన రైతులు, అటవీశాఖ, ఉద్యాన శాఖల అధికారుల మధ్య సమన్వయానికి సంబంధిత శాఖలతో సమావేశం
- పనులు పెద్ద ఎత్తున చేపట్టండి, ఉపాధి హామీ పథకాన్ని వినియోగించండి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కొండా



### పనిప్రదేశాల్లో పాలివ్వడాన్ని అవమానంగా చూడొద్దు

- మహిళల గౌరవానికి భంగం కలిగించే పద్ధతులను త్యజించాలని స్పష్టం
- పాలిచ్చే తల్లులకు తమ బిడ్డ సంరక్షణలో అది భాగమని, దాన్ని అందరూ గౌరవించాలి
- అది వారి హక్కు కూడా కాబట్టి బహిరంగ ప్రదేశాల్లో, పనిప్రదేశాల్లో తల్లి బిడ్డకు పాలివ్వడాన్ని తప్పుపట్టొద్దు

# బీజేపీ ప్రభుత్వం మోసం

**ఆదిలాబాద్ సీసీఐ ఫ్యాక్టరీని తుక్కుగా అమ్మే కుట్ర**
**ఆదిలాబాద్ ఆయువుపట్టను బీజేపీ అమ్మేస్తుంది- కేటీఆర్**
**సిర్పూర్ పేపర్ మిల్లును కేసీఆర్ తెరిపించి నడిపిస్తున్నారు**
**మోడీ తలుచుకుంటే ఆదిలాబాద్ సిసిఐ తెరుచుకోదా?**



**హైదరాబాద్**
ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఫ్యాక్టరీని తుక్కు కింద తెగనమ్మేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సిద్ధం కావడం దుర్మార్గమన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు. సీసీఐని పునఃప్రారంభిస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చి, ఓట్లు దండుకున్న బీజేపీ, ఇప్పుడు ఆ సంస్థను స్క్రాప్ కింద అమ్మాలనుకోవడం ప్రజలను వంచించడమే అని విమర్శించారు. “బీజేపీ అంటే నమ్మకం కాదు... అమ్మకం” అని ఆరోపించారు. సీసీఐ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలని ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న నిరసనలు, వారి ఆర్తనాదాలు కేంద్ర ప్రభుత్వానికి వినిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. 772 ఎకరాల భూమి, 170 ఎకరాల టౌన్‌షిప్, 48 మిలియన్ టన్నుల లైమ్‌స్టోన్ నిల్వలతో సకల వనరులు కలిగిన ఈ సంస్థను అంగడి సరుకుగా మార్చిన పాపం మోడీ ప్రభుత్వానిదే అని మండిపడ్డారు. సిసిఐ కి చెందిన ఎంతో విలువైన యంత్ర పరికరాలను పాత ఇనుప సామాన్ల కింద లెక్క కట్టి ఆన్‌లైన్‌లో - మిగతా3లో

## పోలీసులు సిపాయి ల
# త్యాగాలు మరువలేనివి వారిని గౌరవించాలి






**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు మార్చి 04:** మనకోసం మన ప్రాణాల కోసం దేశ సరిహద్దుల్లో రేయింబవళ్లు కాపలా కాసే వారు జవాన్లు ఐతే గ్రామాల్లో మన రక్షణ కోసం శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రేయింబవళ్లు రక్షణ కలిపించే పోలీసులు సమాజంలో తన విధులను నిర్వహిస్తూ తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలను, ఆస్తులకు రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలు జరుగకుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థే పోలీసు వ్యవస్థ. శాంతి భద్రతలను కాపాడటం, పౌరులను, వారి ఆస్తులను రక్షించడం, నేరాలను నిరోధించడంలో, దర్యాప్తు చేయడం, వారి అధికార పరిధి లో చట్టాలు, నిబంధనలను అమలు చేయడం పోలీసుల బాధ్యత. స్థానిక, ప్రాంతీయ జాతీయ పోలీసు బలగాలు వంటి ప్రభుత్వ సంస్థలు లేదా విభాగాల కోసం పని చేస్తారు, పోలీసు అధికారులు సాధారణంగా ఆత్మ రక్షణ, తుపాకీ లను ఉపయోగించడం, అరెస్టు విధానాలు, ట్రాఫిక్ నియంత్రణ, గుంపు నియంత్రణ, అత్యవసర ప్రతిస్పందన, ప్రథమ చికిత్స వంటి వివిధ నైపుణ్యాలలో శిక్షణ పొందుతారు.టైం కు ఆహారం లేక పోయినప్పటికీ తన భార్య బిడ్డలకు దూరంగా ఉంటూ సమాజం కోసం వారు విధులు నిర్వహిస్తుంటారు అటువంటి శాఖ పోలీస్ శాఖ.. ఒక్కొక్క సారి వారికి ఆహారం లేక పడుకునే రోజులు చాలా ఉన్నాయి. వేరే చోటుకు విధి నిర్వాహణలో వెళ్లేటప్పుడు తనకు ఇచ్చిన బాధ్యతను నిర్వహిస్తూ ఉండటం లో ఖాళీ సమయం లేక తినకుండా నే ఉండిపోతారు. కానీ నిరుత్సాహపడరు తన బాధ్యత అటువంటిది మనో ధైర్యంతో పోరాడుతారు. పోలీస్ స్టేషన్ అనేది ప్రజలతో మమేకమై అనేక సేవలను చేసే వ్యవస్థ పోలీసు వ్యవస్థ. 24 గంటలు ఉద్యోగం ఒక పోలీసు ఉద్యోగం మాత్రమే!! పోలీస్ లేని సమాజం మనం ఊహించలేము. వీరు లేకపోతే నేరాలు పెరిగి గంజాయ్ అమ్మకం నాటు సారా మాఫియా హత్యలు మానభంగాలు ఇంకా అనేక రకాలైన నేరాలు జరుగుతాయి. వీటన్నిటిని అరికట్టే శాఖ ఒక పోలీసు శాఖ మాత్రమే. గ్రామాల్లో ఎన్నికలు జరిగితే పోలీస్ శాఖ అవసరం విఐపి కి భద్రత పోలీస్ శాఖ అవసరం అదేవిధంగా ఒక ఎమ్మెల్యే దగ్గర నుంచి మంత్రులు ముఖ్య మంత్రులు రాష్ట్రపతి ప్రధాన మంత్రులు అనేక మందికి రక్షణ కల్పించే వారు ఒకే ఒక శాఖ పోలీసు శాఖ. అంతే కాదు లాక్ డౌన్ విషయంలో వీరి పాత్ర ప్రత్యేకత అని చెప్పవచ్చు. గ్రామాల్లో కొట్లాట జరిగిన సభలు జరిగిన తిరునాళ్లు కర్ఫ్యూ ఇలా అవినీతి జరిగిన ఇలా చెప్పుకుంటే ఆ శాఖ యొక్క సేవలో చెప్పలేనివి. ఒక్కొక్కసారి విధి నిర్వహణలో కొన్ని వేల మంది అమరులైన వారు ఉన్నారు అందుకే పోలీసు వ్యవస్థను గౌరవిద్దాం.

# బీజేపీ ప్రభుత్వం మోసం

-మొదటిపేజీ తరువాయి

అమ్మడానికి టెండర్లు పిలవడం బీజేపీ ప్రభుత్వ దగుల్బాజీ తనానికి నిదర్శనం అన్నారు. నిర్మాణ రంగంలో సిమెంట్‌కు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని సీసీఐని పునఃప్రారంభించి కార్మికులను ఆదుకోవాలని పదుల సార్లు కేంద్ర మంత్రులను తమ ప్రభుత్వం కోరినా, కనీసం వారు కనికరించకపోవడం ఆదిలాబాద్ ప్రజలకు వెన్నుపోటు పొడవడమే అన్నారు.

**బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచిసీసీఐ ఫ్యాక్టరీని పునఃప్రారంభించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేసిందన్నారు కేటీఆర్. సిసిఐ ను తిరిగి ప్రారంభిస్తే ఆదిలాబాద్‌లోని వేలాది మంది యువతకు ఉపాధి దొరుకుతుందన్న ఉద్దేశ్యంతో ప్రధాని మోదీతో పలుమార్లు ఈ విషయంపై నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చర్చలు జరిపారన్నారు. ఇంతేకాదు తానే స్వయంగా కేంద్ర మంత్రులైన నిర్మలా సీతారామన్, మహేంద్రనాథ్ పాండే, పీయూష్ గోయల్‌లను పలుమార్లు కలవడంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు కూడా రాశానని గుర్తుచేశారు. పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యం లేదా జాయింట్ వెంచర్ రూపంలో



సీసీఐ యూనిట్‌ను తిరిగి తెరిచే విషయాన్ని పరిశీలిస్తామని 2016లో అప్పటి కేంద్ర భారీ పరిశ్రమలు, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ మంత్రి అనంత్ గీతే ప్రకటించారని కేటీఆర్ గుర్తుచేశారు. కాని కేంద్రమంత్రి మాటలు నీటి మీది రాతలుగానే మిగిలాయని విమర్శించారు. ఫ్యాక్టరీ పునప్రారంభానికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించి రాష్ట్ర ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినా.. బీజేపీ ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాలేదన్నారు. రాష్ట్ర పరిధిలో ఉన్న సిర్పూర్ పేపర్ మిల్లును తమ ప్రభుత్వమే తిరిగి ప్రారంభించిందన్న కేటీఆర్, కేంద్రం తలుచుకుంటే సిసిఐ కూడా పునప్రారంభం అయ్యేదన్నారు. ఇక సీసీఐని పునరుద్ధరించాలని ఆదిలాబాద్‌లో వివిధ సంస్థలు, రాజకీయ పార్టీలు చేసిన పోరాటంలో బీఆర్ఎస్ నాయకులు ముందుండి కొట్లాడుతున్నారన్నారు. ఆదిలాబాద్ ప్రజలకు ఆయువుపట్టు లాంటి సిసిఐని తిరిగి ప్రారంభించకుండా ఆ సంస్థ ఆస్తులను వేలం వేసేందుకు సిద్ధమవడం మోడీ ప్రభుత్వ కుటిలత్వానికి పరాకాష్ట అని కేటీఆర్ మండిపడ్డారు.

బీజేపీ మోసపూరిత వైఖరి

2018 ఎన్నికల ప్రచారంలో సీసీఐని తెరుస్తామని హామీ ఇచ్చిన బీజేపీ, ఇప్పుడు ఆ సంస్థను స్క్రాప్‌గా అమ్మేందుకు ఆన్‌లైన్ టెండర్లు పిలవడం ఆదిలాబాద్ ప్రజలకు చేసిన మోసమేనని కేటీఆర్ ఆరోపించారు. అదిలాబాద్ వచ్చిన ప్రతి సందర్భంలో బిజెపి నాయకులు సీసీఐని తెరిపిస్తామని ఇచ్చిన హామీలను ఇప్పుడు మర్చిపోయారు అన్నారు. కేంద్ర మంత్రులు అమిత్ షా నుంచి మొదలుకొని హంసరాజ్ గంగారం వరకు ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో లబ్ధి కోసం సిసి ఐ తెరిపిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు అప్పనంగా అమ్మివేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు కార్మికులతో కలిసి ఉద్యమిస్తామని, సంస్థ పరిరక్షణ కోసం పోరాడతామని కేటీఆర్ ప్రకటించారు.

# ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు..
# తెలంగాణ ప్రభుత్వానికి, ఈసీకి.. సుప్రీం నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

విచారణలో సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు రీజనబుల్ టైమ్ అంటే ఎంతో చెప్పాలని ప్రశ్నించింది. రీజనబుల్ టైమ్ అంటే గడువు ముగిసే వరకా ?. ప్రజాస్వామ్య విధానాలు ఏం కావాలి. ఎంత సమయం కావాలో చెప్పండి. ఆపరేషన్ సక్సెస్ , పేషంట్ డెడ్ అనే తీరు సరికాదు'అని బీఆర్ గవాయి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ తరఫున సీనియర్ న్యాయవాది అర్యమ సుందరం తన వాదనలు వినిపించారు. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోకుండా ఆలస్యం చేసే ఎత్తుగడలు అనుసరిస్తున్నారు. స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడమంటే రాజ్యాంగమిచ్చిన విధులను నిర్వహించడంలో విఫలమైనట్లేనని అన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు విచారణను వాయిదా వేసింది.

**గత విచారణలో**

గత విచారణ సందర్భంగా అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు రీజనబుల్ టైమ్ అంటే ఎంతో చెప్పాలని సుప్రీంకోర్టు కోరింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బీఆర్ఎస్ వాదనలు వినిపించింది. ఈ నేపథ్యంలో రీజనబుల్ టైం ఎంతో చెప్పాలంటూ కోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నించింది. ఇక, తెలంగాణలో పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలు తీసుకునేలా స్పీకర్‌ను ఆదేశించాలని బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఫిరాయించిన ఎమ్మెల్యేలకు ఇటీవలే స్పీకర్ నోటీసులు ఇచ్చారు. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం బాలరాజు సహా పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. మరోవైపు.. గత వాదనల్లో.. తెలంగాణ స్పీకర్ (%వశ్రీఖఅస్త్రుఖు




రాజూామఖనివతీ%) తీరుపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తగిన సమయం.. సరైన సమయం.. అంటూ స్పీకర్ చెబుతూ కాలయాపన చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. మహారాష్ట్ర తరహాలో ఎమ్మెల్యేల పదవీకాలం ముగిసేదాకా ఆగుతారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్లపై పూర్తి వాదనలు విన్నాకే 'ఆ సరైన సమయం'పై తామే ఓ నిర్ణయం తీసుకుంటామని, అవసరమైతే స్పీకర్‌కు సూచనలు చేయడానికి ఉన్న అవకాశాలను కూడా పరిశీలిస్తామని తెలిపింది. ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడనుందా అనే ఆసక్తి నెలకొంది. ఇంతకు ముందు ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

## ప్రక్షాళన మొదలు

-మొదటిపేజీ తరువాయి

కాట కోరారు. అధికారులు తమ మాట వినడం లేదన్న మరి కొందరు నేతలు.. ఇంకా బీఆర్ఎస్ నేతలే అధికారం చెలాయిస్తాన్నారంటూ మరికొంతమంది ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇందిరమ్మ ఇల్లు అయినా తాము చెప్పిన వారికి ఇస్తే గౌరవం ఉంటుందంటూ మీనాక్షి నటరాజన్‌కు పలువురు నేతలు చెప్పారు.

## రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలి



-మొదటిపేజీ తరువాయి

పొడిగించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. తెలంగాణ కొత్త రేషన్ కార్డుల జారీ నేపథ్యంలో అవసరమైన కోటా పెంచాలని సీఎం రేవంత్ కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి ఉత్తమ్, సీఎం.. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ అయ్యారు. 2014–15కి గాను సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేశారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యం బకాయిలు రూ.343.27 కోట్లు విడుదల, సిఎంఆర్ డెలివరీ గడువును పొడిగించాలని కోరారు. కాగా.. గత పదేళ్లుగా తెలంగాణలో ఎక్కడా కూడా రేషన్ కార్డు అమలుకాలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు రేషన్ కార్డులను ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే రేషన్ కార్డుల ప్రక్రియను కూడా ముమ్మరం చేశారు. రేషన్ కార్డుల కోటా కింద రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు ధాన్యం, సబ్సీడీని కేంద్రం ఇవ్వాల్సి ఉంటుంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధాన్యం సేకరణ పెద్ద ఎత్తున జరిగింది. దాదాపు 66.76లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో ధాన్యం ప్రెక్యూర్‌కు సంబంధించి కేంద్రం తన వాటాను కొనుగోలు చేయాలని, అలాగే పౌరసరఫరాల శాఖకు సంబంధించి గతంలో పెండింగ్‌లో ఉన్న నిధులతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులపై కూడా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ దృష్టికి సీఎం తీసుకెళ్లారు. దేశంలో ధాన్యం సేకరణలో పంజాబ్ మొదటి స్థానంలో ఉండగా, రెండో స్థానంలో హర్యానా, మూడో స్థానంలో తెలంగాణ ఉంది.

ఇన్ని లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా.. సన్న బియ్యానికి రూ.500 బోనస్‌ను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో కంటే కూడా ఈ ఏడాది ఎక్కువగా ధాన్యం సేకరణ జరిగింది. కాళేశ్వరం నుంచి నీళ్లు ఇవ్వకపోయిప్పటికీ లక్షల హెక్టార్లలో పంటను పండించి రూ.500 సబ్సీడీతో పంటను కొనుగోలు చేసింది. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉగాది నుంచి రేషన్ సరఫరా ద్వారా సన్న బియ్యాన్ని ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన నిధులను తెలంగాణకు వెంటనే మంజూరు చేయాల్సిందిగా కేంద్రమంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆ శాఖకు సంబంధించిన ఇతర అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.




## రివర్స్ గేర్‌లో ఆర్మూర్ కార్

**నిజామాబాద్ :** ఆ జిల్లా బీఆర్ఎస్‌కి కంచుకోట. కానీ ఇప్పుడు ఆ జిల్లాలో పార్టీ క్యాడర్‌కి ధైర్యం చెప్పే బాస్ కరువయ్యాడట. గత 10 ఏళ్లలో 8 నుంచి 9 ఎమ్మెల్యే స్థానాలు గెలుచుకున్న గులాబీ పార్టీ పరిస్థితి అక్కడ అంత దయనీయంగా ఎందుకు తయారైంది? ఆ జిల్లాలో మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాలకు ఎందుకు ముఖం చాటేస్తున్నారు?. పార్టీ అధినేత ఆదేశాలను సైతం ఎందుకు పట్టించుకోవడం లేదునిజామాబాద్ జిల్లాలో తాజా మాజీ ఎమ్మెల్యేల తీరు పై.. గులాబీ క్యాడర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కష్ట కాలంలో ఉంటే.. నేతలు నియోజకవర్గానికి ముఖం చాటేస్తుండటం కార్యకర్తలకు మింగుడు పడటం లేదంట. ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిస్తే జిల్లాలో సగానికి పైగా నియోజకవర్గాల్లో అసలు ఉలుకు పలుకే ఉండటం లేదంట. బాల్కొండ లో మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అడపాదడపా నియోజకవర్గంలో పర్యటిస్తూ క్యాడర్‌ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.కామారెడ్డిలో బీఆర్ఎస్ మొత్తం ఖాళీ అయినట్లే అంటున్నారట. బాన్సువాలో మాజీ మంత్రి, మాజీ స్పీకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అధికార పార్టీలో చేరి కారు టైర్లను పంచర్ చేశారు. దాంతో అక్కడ గులాబీ పార్టీకి లీడర్ లేకుండా పోయాడు. ఆర్మూర్‌లో మొక్కుబడిగా కనిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కేసీఆర్ ఫామౌస్‌లోనే ఎక్కువ సమయం గడుపుతున్నారంట. బోధన్‌లో మాజీ ఎమ్మెల్యే షకీల్ అయితే ఓడినప్పటి నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గం ముఖం చూడలేదు. షకీల్ దుబాయ్‌కి పరిమితం అవ్వడంతో ఆయన భార్య భార్య అయేషా ఫాతిమా ఇన్చార్జ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే రాజకీయాలకు పూర్తిగా కొత్త అయిన ఆమె క్యాడర్‌ని కపడుకోలేక పోతున్నారు.ఇక నిజామాబాద్ అర్బన్, రూరల్, ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గ నేతలు కేటీఆర్ ఆదేశాలను కూడా లైట్ తీసుకున్నారట. ముందుండి నడిపించే నాయకుడు లేక పోవడంతో ఆ నియోజకవర్గాల్లో పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను కూడా నిర్వహించే దిక్కు లేకుండా పోయిందంట. జామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో పార్టీ దాదాపుగా ఖాళీ అయ్యిందట. మొన్నటి వరకు మేయర్‌గా బీఆర్ఎస్ నాయకుడు కొనసాగినప్పుడు అంతో ఇంతో హడావుడి కనిపించేది. అయితే కౌన్సిల్ కాలం చెల్లి మేయర్ పదవీ కాలం అయిపోవడంతో అర్బన్‌లో పార్టీకి లీడర్ లేకుండా పోయాడంట. మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్‌గుప్తా పార్టీని వీడే వారిని బుజ్జగించే ప్రయత్నం కూడా చేయడం లేదంట.నిజామాబాద్ రూరల్ లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి అనంతరం. నియోజకవర్గం లోనే ఉన్నప్పటికీ.. ఆయన యాక్టివ్‌గా లేకపోవడంతో గులాబీ క్యాడర్ మొత్తం హస్తం గూటికి క్యూ కట్టారట. అధిష్టానం ఇప్పుడు రూరల్ నుంచి కాకుండా గతంలో బాన్సువాడ ఎమ్మెల్యే గా అనుభవం ఉన్న బాజిరెడ్డిని మళ్ళీ వచ్చే ఎన్నికల్లో అక్కడి నుంచే పోటీ చేయాలని చెపుతున్నా.. ఆయన సుముఖంగా లేరన్న ప్రచారం జరుగుతోంది. నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పార్టీ క్యాడర్ని ఉత్సాహపరచడానికి జిల్లాలో పర్యటిస్తున్నా.. నేతలు, వారి సహకారం కరువవ్వడంతో

# ఒకే చితి పై భార్యాభర్తల అంత్యక్రియలు

**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిది మార్చి 4:** పెళ్లి చేసుకొని 45 సంవత్సరాలు ముగ్గురు కూతుర్లతో మనవళ్లు మనవరాళ్లతో ఆనందంగా గడిచిపోయింది శేష జీవితం ప్రశాంతంగా గడుపుదాం అనుకున్న ఆ వృద్ధ దంపతులకు ఆర్టీసీ బస్సు రూపంలో మృత్యు ఒడిలోకి చేర్చుకుంది. మార్చి 2 వ తేదీ ఎకిన్ పూర్ గ్రామానికి చెందిన జౌడి నర్సారెడ్డి తన భార్య అనసూర్యతో కలిసి ద్విచక్ర వాహనం తీసుకుని మెట్ పల్లి మండలం వేంపేట గ్రామంలో ఓ శుభకార్యానికి బయలుదేరాడు వేంపేట గ్రామ మూలమలుపు వద్ద ఓ ఫంక్షన్ హాల్ వైపు తన వాహనాన్ని తిప్పుతుండగా మృత్యు రూపంలో వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టగా నర్సారెడ్డి నేరుగా బస్సు టైర్ కిందకు వెళ్లిపోయి అతని తల పగిలి అక్కడికక్కడే మృతి చెందగా ఆయన భార్య అనసూర్య తీవ్ర గాయాల పాలవడంతో హుటాహుటిన నిజామాబాద్ లోని ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. సోమవారం నర్సారెడ్డి అంత్యక్రియలు నిర్వహించాల్సి ఉండగా ఆయన చిన్న కూతురు ఆస్ట్రేలియాలో ఉండడం వలన రావడానికి రెండు రోజుల సమయం పట్టడంతో మంగళవారం నర్సారెడ్డి అంత్యక్రియలు చేద్దామనుకున్నారు ఈ లోపు సోమవారం రాత్రి చికిత్స తీసుకుంటున్న అనసూర్య కాస్త మృతి చెందింది. సోమవారం రాత్రి చిన్న కూతురు ఆస్ట్రేలియా నుండి మిగతా కూతుళ్లు అందరూ కుటుంబానికి చేరుకోగా పిడుగు లాంటి వార్త వారి చెవిలో పడింది మీ అమ్మ కూడా చనిపోయింది డెడ్ బాడీ తీసుకొస్తున్నారని చెప్పడంతో



తీవ్ర దుఃఖ సాగరంలో రెండు రోజుల నుండి రోదిస్తున్న వారిని ఎవరు ఆపే తరం లేకుండా పోయింది. బంధు బలగం కలిగిన ఆయన కుటుంబ సభ్యులు ఇరువురి మృతి రెండురోజుల వ్యవధిలో జరిగిన ఒకే రోజు ఒకే చితిపై వారిని ఖననం చేయడం గ్రామంలో విషాద ఛాయలు అలుముకుని తీవ్ర చర్చనీయాంశమైంది. మంగళవారం ముగ్గురు కూతుళు,, అల్లుళ్లు, మనవళ్లు, మనమరాళ్లు అశ్రునయనాల మధ్య ఒకే చితిపై ఇరువురి అంత్యక్రియలు వారి బంధువులు గ్రామంలోని వేల మంది సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు.

## హుజురాబాద్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధుల ఎంపిక అభివృద్ధిపై నాదే బాధ్యత-కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

హుజురాబాద్ ఉపాధ్యాయులకు “గురు వందనం”

టీచర్ ఎమ్మెల్సీ మెజార్టీ ఇచ్చినందుకు

హుజురాబాద్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు

ఎంపిక మరియు అభివృద్ధి పై నాదే బాధ్యత

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి మార్చి 04** :హుజురాబాద్ అసెంబ్లీ పరిధిలోని ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రమశిక్షణ నిబద్ధతతో పని చేసిన కార్యకర్తలకు పట్టం కట్టిస్తామని, హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి పైన, ప్రజా ప్రతినిధుల ఎంపిక పైన పూర్తిగా బాధ్యత వహిస్తానని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కార్యకర్తలకు అభయమిచ్చారు . కార్యకర్తలు సమిష్టిగా పని చేస్తూ టీచర్ ఎమ్మెల్సీ ఓటు వేసిన ప్రతి ఉపాధ్యాయుడు (గురువును) గురు వందనం పేరుతో నమస్కరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి జమ్మికుంట



## టీయూడబ్ల్యూజేయూ అడ్డగూడూరు మండలం నూతన కమిటీ ఎన్నిక



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి మార్చి 04 :** టీయూడబ్ల్యూఐజేయూ అడ్డగూడూరు మండలం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా దాసరి బాలకృష్ణ, అధ్యక్షుడిగా బీసు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా కడియం సంజీవ, ఉపాధ్యక్షుడిగా బైరెడ్డి మనోహర్ రెడ్డి, కోశాధికారిగా అంబటి అనిల్, గౌరవ సలహాదారుగా మారోజు మల్లయ్య చారి, సహాయ కార్యదర్శిగా నోముల ఉపేందర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పరిగల కనకయ్య, తలపాక మహేష్, పొన్నాల భాస్కర్, కంబాల బద్రి తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి

**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి మార్చి 04:** చేపల వేటకు వెళ్లిన యువకుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన ఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై సతీష్ కథనం ప్రకారం.. మరిపెడ మండలం, పురుషోత్తమాయ గూడెం గ్రామానికి చెందిన జరుపుల కోట, అరుణ దంపతుల కుమారుడు జర్పుల శశి(20)బంధువులతో కలిసి గ్రామ శివారు ఆకేరు వాగులో చేపల వేటకు వెళ్లారు. కరెంట్ తీగ తో చేపలు పట్టే క్రమంలో ఏమరుపాటు తో విద్యుదాఘాతానికి గురై శశి అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు ఎస్సై తెలిపారు.



**ముగ్గిరిపై కేసు నమోదు**

గతంలో ఇలాంటి సంఘటనలు జరిగినా కానీ నిర్లక్ష్యం వహించి చేపల వేటకు ప్రేరేపించి శశి మృతికి పరోక్షంగా కారణమైన జరుపుల శ్రీను, బానోత్ లాలు, బానోత్ యోగి లపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు మరిపెడ ఎస్సై సతీష్ తెలిపారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి మార్చి 4 :** కోరుట్ల నియోజకవర్గం ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆత్మవిశ్వాసంతో రాయాలని సూచించారు. మీ లెక్చరర్లు మీ తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసే సమయం ఇది. మీ మీద మీకున్న నమ్మకాన్ని పరీక్షించుకునే సమయం రానే వచ్చింది. మీరు చదివిన ఇన్ని రోజుల కష్టానికి తగిన ఫలితం దక్కబోతుందని అన్నారు. మీ ప్రిపరేషన్ పై మీకున్న నమ్మకం ఎటువంటి అధైర్యాన్ని లోను కాకుండా ఈ పరీక్షల్లో మీరు మంచి మార్కులు సాధించి ఈ గెలుపు మీ భవిష్యత్తులో మీరు సాధించబోయే ఎన్నో విజయాలకు ఇది మొదటి మెట్టు కాబోతుందని ఆకాంక్షించారు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి అని పిలుపునిచ్చారు.



## మల్క కొమురయ్య విజయోత్సవ సంబరాలు చేసుకున్న కోరుట్ల పట్టణ బిజెపి నాయకులు



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి మార్చి 04:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో సోమవారం వెలువడిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మల్క కొమురయ్య భారీ విజయం సాధించిన సందర్భంగా టీచర్స్ అందరికి ధన్యవాదాలు తెలుపుతూ మంగళవారం కోరుట్ల పట్టణ శాఖ బీజేపీ అద్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో టపాసులను కాల్చి, స్వీట్లు పంపిణి చేసి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల పట్టణ అద్యక్షులు బింగి వెంకటేష్, టీచర్ ఎమ్మెల్సీ అసెంబ్లీ కన్వీనర్ సుదవేని మహేష్, కోరుట్ల పట్టణ కన్వీనర్ అక్కెనపెల్లి వెంకట రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శులు, ఇట్యాల నవీన్, చెట్లపెల్లి సాగర్ , మాజీ కౌన్సిలర్ మడవేని నరేష్, సీనియర్ నాయకులు తిరుమల వాసు, చిరుమల్ల ధనంజయ, ఉరుమడ్ల చరణ్, పొతుగంటి శ్రీనివాస్, గిన్నెల శ్రీకాంత్, ఎర్ర రాజేందర్, కంఠం ఉదయ్, బిజెవైఎం కలాల సాయి చంద్ తోట దుర్గా ప్రసాద్, చింతకింది గోపాల్, ఓం ప్రకాష్, తహర్, నెమూరి విజయ్, గడ్డం రాజశేఖర్, పంబాల అజయ్, తైదల ప్రశాంత్, దామ శ్రవణ్, ఉప్పులుటి రాఘవులు, రాధారపు సత్యనారయణ, మిట్టపెల్లి రవీందర్, హన్మంతు బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టు యూ ఆధ్వర్యంలో సంబరాలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి మార్చి 04:** అడ్డ గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో పింగిలి శ్రీ పాల్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిచిన సందర్భంగా బాణాసంచా కాల్చి కేక్ కట్ చేశారు. అధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల గురించి ఆలోచించే పరిష్కరించే ఏకైక సంఘమని తెలిపారు అందుకే ఉపాధ్యాయులందరు కలిసి సమిష్టిగా గెలిపించారని తెలిపారు. ప్రధాన కార్యదర్శి కూరేళ్ల యాకస్వామి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏకైక అతిపెద్ద సంఘమని ఉపాధ్యాయుల అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ సబిత,రాజ వర్ధన్ రెడ్డి సుధా గాని యాదగిరి, బైరెడ్డి రాం రెడ్డి, జోగు రామచంద్ర విజయలక్ష్మి సైదుల, సాంసన్ నరేష్ లక్ష్మయ్య, నరసింహారెడ్డి, నివేదిత,యాదగిరి, శేఖర్ , నవీన్, నాగరాజు, లోకేష్, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## కేపీఎస్ విద్యార్థులకు ఎలక్ట్రానిక్ ప్రోడక్ట్ మేకింగ్ వర్క్ షాపు




**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి మార్చి 04:** కోరుట్ల స్థానిక ఝాన్సీ రోడ్డులోని కోరుట్ల పబ్లిక్ స్కూల్ లో తెలంగాణ ఇన్నోవేటర్, వైజ్ఞానిక తపస్వి సెన్సార్ మల్లేశం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఎల్ఈడి బల్బులు తయారు చేయడం నిర్వహించినట్లు కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు. గ్రామంలో జిల్లాలో రాష్ట్రంలో దేశంలో వస్తువు తయారవుతే యువతకు ఉపాధి కల్పన జరుగుతుందని ఉద్దేశంతో మేకిన్ ఇండియా, లోకల్ ఫర్ లోకల్ ప్రోడక్ట్ కు ప్రాదాన్యత ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు విద్యార్థులకు ప్రోడక్ట్ మేకింగ్ నేర్పిస్తే నిరుద్యోగ సమస్యతో బాధపడకుండా ఉపాధి కల్పించే స్థాయిలో ఎదుగుతారని ఉద్దేశ్యంతో ఎలక్ట్రానిక్ ప్రోడక్ట్ మేకింగ్ వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగిందని ఈ వర్క్ షాప్ లో దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొని 500 ల ఎల్ఈడి బల్బులను స్వయంగా తయారు చేశారని ఈ సదస్సు లో విద్యార్థులకు లెడ్ బల్బ్ లో వాడే వివిధ కాంపౌండ్స్ పై అవగాహన పవర్ సేవింగ్ వివిధ అంశాలపై అవగాహన కల్పించిన మల్లేశం సార్ ను కెపి ఎస్ ప్రిన్సిపాల్ స్టూడెంట్స్ టీచర్స్ సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు, ముందు ముందు నిత్య జీవితంలో ఉపయోగపడే రియాలిస్టిక్ ప్రాక్టికల్ వర్క్ షాపు నిర్వహిస్తామని అన్నారు.

## గచ్చిబౌలి డివిజన్ లో సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

**షణ్ముఖ వెలుగు, శేరిలింగంపల్లి ప్రతినిధి మార్చి 04:** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టీఎన్జీవోస్ కాలని అలై బలై చౌరస్తా నుంచి జీ పి ఆర్ ఎ క్వార్టర్స్ ప్రధాన రహదారి పై రూ. 44. 59 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టం ను పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు శ్రీ ఆరెకపూడి గాంధీ ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి , ఎలక్ట్రికల్ ఈఈ మల్లికార్జున్ , డిఇ కవిత తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ సెంట్రల్ లైటింగ్ ద్వారా రాత్రి సమయంలో రహదారిపై ప్రయాణించే ప్రజలకు మెరుగైన రహదారి దృశ్యత లభిస్తుందని తెలిపారు. గచ్చిబౌలి ప్రాంతంలో స్మార్ట్ సిటీ ప్రమాణాలకు అనుగుణంగా రహదారి అభివృద్ధిని కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.గచ్చిబౌలి డివిజన్ లో రహదారి సౌకర్యాలను మెరుగుపర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు ను వేగంగా,నాణ్యతతో పూర్తి చేసిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఈఈ మల్లికార్జున్, డీఈ కవిత , సూపర్ వైజర్ మహేష్ రెడ్డి, రాజు, పవన్ డివిజన్ నాయకులు, టీఎన్జీవోస్ కాలనీ వాసులు ,సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## అడ్డ గూడూరు మండల కేంద్రంలో బిజెపి నాయకుల సంబరాలు

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి మార్చి 04 :** ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తపాస్ బలపరిచిన బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్య గెలిచిన సందర్భంగా అడ్డ గూడూరు మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు మాట్లాడుతూ.. విద్యావంతులు ఉపాధ్యాయులు విద్యార్థులు భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించి తెలంగాణలో మార్పు కావాలని ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్క కొమురయ్య ను గెలిపించడం జరిగిందన్నారు. బిజెపి అభ్యర్థులకు ఓటు వేసిన ఉపాధ్యాయుల సంఘాలకు కృతజ్ఞతలు తెలియజేశారు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన ప్రజా సమస్యల అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం పోరాటం చేస్తుందన్నారు. గెలుపు ఓటమి లతో సంబంధం లేకుండా ప్రజల్లో ఉండే పార్టీ బిజెపి పార్టీయే అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు గెలిచే విధంగా పని చేస్తామని అన్నారు.



ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు కొత్తూరు నవీన్ కుమార్, లింగాల నరసింహ గౌడ్, మండల ఉపాధ్యక్షులు మరాటి కుమారస్వామి,జిల్లా మాజీ కార్యదర్శి లింగాల శ్యాంసుందర్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు మేకల ఇమ్మానియేల్, మండల కార్యదర్శి దేశ బోయిన నాగరాజు, బూత్ అధ్యక్షులు కూరాకుల యాదగిరి, వెల్దవి బూత్ అధ్యక్షులు నిమ్మల రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లోకి నిఖిల్ భరత్ స్కూల్ పూర్వ విద్యార్థి ఎం ప్రీతి



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి మార్చి 4 :**జగిత్యాల జిల్లా మెట్ పల్లి పటణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హైస్కూల్ పూర్వ విద్యార్థి యం. ప్రీతి కి ఢిల్లీ లో నిర్వహించిన 76 వ స్వాతంత్ర్య వేడుకలో ఫోక్ డ్యాన్స్ ప్రదర్శనకు గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డు వచ్చింది. ప్రస్తుతం ఆమె హైదరాబాద్ లోని కస్తూర్బా డిగ్రీ పీజీ కాలేజ్ లో గ్రాడ్యుయేషన్ చదువుతోంది. చిన్నప్పటి నుండి నృత్యం,సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తి కలిగి అన్ని కల్చరల్ ప్రోగ్రామ్స్ లో ఆమె పాల్గొని పాఠశాలలో మంచి గుర్తింపు తెచ్చుకున్నది. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ప్రిన్సిపాల్ బుంగ మహర్షి ప్రీతి ని పాఠశాలకు ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ప్రీతి ని ఆదర్శంగా తీసుకొని చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమంలో కూడా పాల్గొన్నప్పుడే విద్యార్థిలో సంపూర్ణ వికాసం ఏర్పడుతుందని అన్నారు. ప్రీతి భవిష్యత్తులో ఇంకా ఎన్నో పథకాలు.అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ప్రీతిని బాల్యం నుండి ప్రోత్సాహించిన ఉపాధ్యాయులను మరియు వారి తల్లిదండ్రులను ఈ సందర్భంగా అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయిని యం.అనిత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారు విక్రయ దారుల పై ఎక్సైజ్ అధికారుల చర్యలు



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి మార్చి 04 :** గుడుంబా తయారీ దారులు, విక్రయాలు రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డి పేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు.

సోమవారం మండలంలోని అల్మాస్ పూర్ , బుగ్గ రాజేశ్వర తండా లోని గుడుంబా స్థావరాల పై జిల్లా ఎక్సైజ్ టాస్కోర్స్ పోలీసులు ఎక్సైజ్ సిబ్బంది ఉమ్మడిగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పది కిలోల బెల్లం, రెండు కేజీల పట్టిక, 10 లీటర్ల నాటు సారాయి ని స్వాధీనం చేసుకున్నారు. 50 లీటర్ల బెల్లం పానకం ను ధ్వంసం చేశారు. నాటు సారా తయారు చేసిన ఇద్దరిపై కేసు నమోదు చేశారు ఒక గిరిజన మహిళను డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ ఎదుట బైండోవర్ చేశారు. ఈ దాడుల్లో డిటిఎఫ్ ఎక్సైజ్ ఎస్సై శైలజ ,సిబ్బంది రాజు, మల్లేష్ ,యోగివర్మ, సుమన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాతాశిశు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి డిఎం అండ్ హెచ్వో రజిత





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి మార్చి 04:** జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఎల్లారెడ్డి పేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో అమలవుతున్న కేంద్ర ఆరోగ్య పథకాలపై ఆసుపత్రి ఆరోగ్య కార్యకర్తలు,సిబ్బంది, ఆశా కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాతా శిశు ఆరోగ్యము పై శ్రద్ధ వహించాలని , గర్భవతుల నమోదు, గర్భవతులు చెకప్ లలో వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా ఇప్పించాలని డి ఏం అండ్ హెచ్ ఓ ఆదేశించారు. సాధారణ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగేలా చూడాలని సూచించారు. ఈ తనిఖీల్లో వైద్యాధికారి సారియా, వైద్యులు,అరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్ ప్రశాంతంగా పరీక్షలు వ్రాయండి

– ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి మార్చి 04 :** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఇంటర్ విద్యార్థులు ఎటువంటి ఆలోచనలను మనసులోకి రానివ్వకుండా, ఒత్తిడి లకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని కోరుతూ ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఓ ప్రకటనలో బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు.. ఈ సందర్భంగా మీరు ఇన్నాళ్లు పడిన కష్టానికి తగిన విజయం మీకు అందాలని కోరుకుంటున్నామని.. మీ భవిష్యత్ కు కీలకమైన మలుపు ఇది..పరీక్ష హాల్ కు సకాలంలో చేరుకోండి.. ప్రశాంతంగా పరీక్షలు వ్రాయండి. మీ లక్ష్యం దరికి తప్పక చేరుస్తుందని విద్యార్థులందరూ మంచి ఉత్తీర్ణత సాధించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.

# జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో ఆరికెపూడి గాంధీ సమీక్ష





**షణ్ముఖ వెలుగు హఫీజ్ పేట్ ప్రతినిధి మార్చి 04:** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆయా డివిజన్ల లో నెలకొన్న పలు సమస్యలు, మిగిలి ఉన్న పనులు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి, ఇంజనీరింగ్ విభాగం అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకెపూడి గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి సర్కిల్, చందా నగర్ సర్కిల్, కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్ లలో నెలకొన్న పలు సమస్యలకు పరిష్కారాలు మరియు చేపట్టే పలు అభివృద్ధి పనులు ,ప్రజల ఇబ్బందులను తీర్చే విదంగా చర్యలు చేపట్టే విధంగా పలు సూచనలు ఇచ్చారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్షా నిర్వహించి చేపట్టవలసిన పనులలో జాప్యం నివారణకు చర్యలు చర్చించనైనది చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, అదేవిధంగా ప్రజల సౌకర్యార్థం ప్రథమ ప్రాధాన్యత గా పనులు చేపట్టాలని, కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, శంకుస్థాపన చేసిన పనులలో జాప్యం నివారణకు చర్యలపై సమీక్షా సమావేశం జరపడం జరిగినది. రోడ్లు, నాలా నిర్మాణ పనులు, పార్క్ లు ఏవైతే పెండింగ్ లో ఉన్నవో వాటిని త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అదేవిధంగా టెండర్లు పూర్తయిన పనులను వెంటనే పనులు చేపట్టాలని గాంధీ సూచించారు యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను పిఏసి చైర్మన్ ఆరెకెపూడి గాంధీ ఆదేశించాడు పనుల్లో జాప్యాన్ని సహించే ప్రసక్తే లేదని, పనులు తీసుకొని జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని ఆరెకపూడి గాంధీ అధికారులను ఆదేశించారు . ఈ సమీక్షా సమావేశం లో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ దుర్గాప్రసాద్, ఈఈ కెవిఎస్ రాజు, ఈఈ గోవర్ధన్ గౌడ్, డిఈ ఆనంద్, డిఈ విశాలాక్షి, డిఈ దుర్గాప్రసాద్, డిఈ రమేష్, డిఈ నిఖిల్, ఎఈ జగదీష్ ,ఎఈ భాస్కర్, ఎఈ ప్రతాప్, ఎఈ ప్రశాంత్, ఎఈ సంతోష్, ఎఈ సంతోష్ రెడ్డి, ఎఈ రాజీవ్, ఎఈ శ్రావణి, ఎఈ సాయి ప్రసన్న, మరియు తదితరులు పాల్గొన్నారు.

# పసుపుకు మద్దతు ధర ప్రకటించాలి

రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో రైతుల నిరసన

నాఫెడ్ చే కొనుగోలు చేయించాలని డిమాండ్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి మార్చి 4:** పసుపు పంటకు క్వింటాలు కనీస మద్దతు ధర రూ.15 వేలు మద్దతు ధర ప్రకటించాలని రైతు ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో పసుపు క్రయ, విక్రయాల తీరును పరిశీలించి పసుపుకు పలుకుతున్న ధరల తీరుపై నిరసన తెలిపారు. గిట్టుబాటు ధర లభించక పసుపు పండించిన రైతుకు పంట కోసం పెట్టిన పెట్టుబడి వ్యయం కూడా నిండక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పసుపు బోర్డు వచ్చినప్పటికీ మద్దతు ధర ప్రకటించకపోవడం తో రైతులకు మేలు జరగడం లేదన్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో పసుపుకు కనీసం మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ట్రేడ్ లైసెన్స్ దారులు పెద్ద సంఖ్యలో మార్కెట్లో ఉన్నప్పటికీ కేవలం ఐదారుగురు మాత్రమే ఆన్ లైన్ వేలంలో పాల్గొనడం బాధాకరమని, పోటీ లేకపోవడంతో ఇష్టారీతిగా ధరలకు కొనుగోలు చేస్తుండటం వల్ల రైతుకు నష్టం జరుగుతుందన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మద్దతు ధరను ప్రకటించి నాఫెడ్ చేత గాని, మార్క్ ఫెడ్ చేత గాని కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి మద్దతు ధరతో పసుపు ను కొనుగోలు చేయించి రైతులను ఆదుకోవాలని రైతు ఐక్యవేదిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నల్ల రమేశ్ రెడ్డి, నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, మామిడి నారాయణరెడ్డి, మారు మురళీధర్ రెడ్డి, యాళ్ల తిరుపతి రెడ్డి, కాటి పెల్లి నగేశ్ రెడ్డి, దుర్గా ప్రసాద్, రాజశేఖర్రెడ్డి, ఎలిసె గూడ పాపన్న, మల్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్ మెన్ ల సేవలు ప్రశంసనీయం





– ఎన్పీడీసీఎల్ ఎస్ఈ షాలియా నాయక్

– ఘనంగా లైన్ మెన్ దివస్ వేడుకలు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి మార్చి 04:** వినియోగదారుల సేవలో నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందించడంలో లైన్ మెన్ ల పాత్ర ప్రశంసనీయమని జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఈ శాలిని నాయక్ పేర్కొన్నారు. లైన్ మెన్ దివస్ సందర్భంగా మెట్ పల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక, వ్యవసాయ పురోభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కొరకు క్షేత్రస్థాయిలో లైన్ మెన్ లు అహోరాత్రులు శ్రమించి మంచి సేవలు అందిస్తున్నారని సిబ్బందిని కొనియాడారు. లైన్ మెన్ లు పనికి ఉపక్రమించేటప్పుడు ముందస్తు రక్షణ చర్యలు గైకొనాలని, ప్రమాదాల నివారణకు పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకోవాలని సూచించారు. తద్వారా తనతోపాటు ఇతరులను కూడా ప్రమాదాల బారి నుండి రక్షించవచ్చని పేర్కొన్నారు. డీఈ గంగారాం మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ఇంటర్మీడియట్ పరీక్షలు, రంజాన్ తదితర ముఖ్యమైన సందర్భాల్లో అంతరాయాలు లేని సరఫరా అందించుటకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగం, పరిశ్రమల కొరకు వేలాది కోట్ల విదేశీ పెట్టుబడులకు విద్యుత్ రంగంలో అద్భుతమైన మౌలిక వసతులు కారణమని అందుకు క్షేత్రస్థాయి సిబ్బంది అవిశ్రాంత కృషి కారణమని ఏడిఈ మనోహర్ తెలిపారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు గతంలో విధుల్లో ఉండి అశువులు బాసిన లైన్ మెన్ లకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. సేవలో అత్యుత్తమ ప్రతిభ సిబ్బందికి ఎస్ఈ శాలియా నాయక్ మరియు డిఇ గంగారం లు ప్రశంసా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఈ లు రవి, అజయ్, సబ్ ఇంజనీర్లు రమేష్, అభినయ్, స్రవంతి వివిధ మండలాల క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇద్దరి అరెస్టు, రిమాండ్ కు తరలింపు



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి మార్చి 04:** ఎల్లారెడ్డి పేట పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎల్. రవీందర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ పెట్రోలింగ్ చేస్తూ రాజన్న పేట గ్రామ శివారు లోకి వెళ్తుండగా పోలీస్ వాహనానికి ఎదురుగా ఇసుక లోడ్ తో ట్రాక్టర్ రావడంతో ఇసుక రవాణా కు సంబంధించిన పత్రాలు చూపాలని డ్రైవర్ ను అడుగగా ఎలాంటి అనుమతి పత్రాలు చూపలేదు. ఇసుక రవాణా కు అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న గొల్ల పల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ ఆలకుంట రాజు ట్రాక్టర్ యజమాని కృష్ణ నాయక్ తండాకు చెందిన శివరాత్రి నర్సింహులు ను అదుపులోకి తీసుకొని ఇసుక ట్రాక్టర్ ను స్వాదీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎల్లారెడ్డి పేట ఎస్సై ఎన్. రమాకాంత్ కేసు నమోదు చేసి అట్టి ట్రాక్టర్ డ్రైవర్ యజమానులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రమాకాంత్ హెచ్చరించారు